## క్లుప్తంగా

### నేడు స్వర్ణలో 'జగనన్న సురక్ష'

**కారంచేడు:** మండలంలోని స్వర్ణ–1,2 గ్రామ సచివాలయాల పరిధిలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో డీ విజయలక్ష్మి, తహశీల్దార్ ఎస్ వెంకటరత్నంలు గురువారం సంయుక్త ప్రకటలో తెలిపారు. స్వర్ణ గ్రామంలోని రెండు గ్రామ సచివాలయాల వద్ద రెండు టీంల పర్యవేక్షణలో కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. అవసరమైన, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సంబంధిత అధికారులు కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని వారు కోరారు.

### మోడల్ స్కూల్ అడ్మిషన్లపై స్పెషల్ డ్రైవ్ నేడు

**చీరాల అర్బన్:** మండలంలోని ఈపూరుపాలెంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 6,7,8,9 తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో సీట్ల భర్తీ కోసం శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జే సరళ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు శుక్రవారం ఉదయం 9 గంటలకు ఏపీ మోడల్ స్కూల్‌లో హాజరు కావాలన్నారు. ఈఅవకాశం ఈ ఏడాదికి చివరి అవకాశమని, విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలన్నారు.

### నేడు పట్టణంలో గడప గడపకు..

**చీరాల:** పట్టణంలోని 12వ వార్డులోని వీరరాఘవపేట గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ప్రకటన విడుదల చేసింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పాల్గొంటారని ప్రకటనలో చెప్పారు.

### 100 శాతం రికవరీ తప్పనిసరి

**జే.పంగులూరు:** స్త్రీనిధి రికవరీ 100 శాతం ఉండాలని స్త్రీనిధి మేనేజర్ నాగూర్‌బాబు అన్నారు. మండల పరిధిలోని వెలుగు కార్యాలయంలో గురువారం ఏపీఎం జ్యోతి ప్రసాద్‌బాబు అధ్యక్షతన వీవోఏల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న స్త్రీనిధి మేనేజర్ నాగూర్‌బాబు స్త్రీనిధి రికవరీపై ఆరా తీశారు. స్త్రీనిధి సరిగాలేని గ్రామ సంఘాలను గుర్తించి సంబంధిత వీఓఏలపై మండిపడ్డారు. ఎక్కడ అవకతవకలు లేకుండా లోన్లు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌సీ విజయభాస్కర్, సీసీలు కామేశ్వరరావు, సాల్మన్, దాసు, భాస్కరమ్మ పాల్గొన్నారు.

### జాగ్రత్తలతో డెంగీ నివారణ సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న డీటీ రవికుమార్

**చినగంజాం:** డెంగీ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్ విజయ భాస్కర్ అన్నారు. గురువారం డెంగీ నివారణ మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా గ్రామంలో డెంగీ నివారణ ర్యాలీ ఆసుపత్రి సిబ్బందితో కలిసి నిర్వహించారు. దోమ కాటు వలన డెంగీ జ్వరం వస్తుందన్నారు. ఇంటి పరసరాల్లో మంచినీటిని నిల్వ ఉండకుండా మూతలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాలొన్నారు.

### రీసర్వే పకడ్బందీగా పూర్తిచేయాలి

**బల్లికురవ:** ప్రభుత్వం జగనన్న భూహక్కు, భూ సర్వేలో భాగంగా గ్రామాల వారీగా జరుగుతున్న రీసర్వేలో ఎలాంటి లోపాలు జరగకుండడా పకడ్బందీగా పూర్తి చేయాలని తహశీల్దార్ కే రవిబాబు కోరారు. గురువారం స్థానిక కార్యాలయంలో 20 సచివాలయాల్లోని వీఆర్‌వోలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. జగనన్న సురక్ష క్యాంపుల్లో కూడా రెవెన్యూ పరంగా ఇవ్వాల్సిన డాక్యుమెంట్లను సత్వరమే అందించాలని కోరారు. సమావేశంలో డీటీ రవికుమార్ పాల్గొని మాట్లాడారు.

### ఉచిత కంటి వైద్యశిబిరం

**చీరాల:** దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి ఆధ్వర్యంలో అమ్మ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ అమృతపాణి తెలిపారు. ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేస్తామన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### ఉచిత కంప్యూటర్ శిక్షణ

**వేటపాలెం:** స్థానిక బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కళాశాల్లో పదోతరగతి, ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశా ప్రిన్సిపాల్ జి ఆదిలక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు ఉచితంగా టైలరింగ్, ఎంబ్రాయిడరీలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణకు వచ్చే అభ్యర్థులు 79812 47244, 70135 35317 ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

---

**ఏ అధికారి చుట్టూ తిరగాల్సిన పనిలేదు.**



ఈమె పేరు దొగుపర్తి శారద. పందిళ్లపల్లిలో నివాసం ఉంటోంది. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరం అయ్యాయి. గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని తెలిసి వలంటీర్ ద్వారా గురువారం ఉదయం దరఖాస్తు చేశారు. సాయింత్రం వలంటీర్ ఇంటికి వచ్చి ధ్రువపత్రాలు చేతికిచ్చారు. గతంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయాల చుట్టూ రోజూ తిరగాల్సి వచ్చేది. కార్యక్రమంలో ఆదాయ సర్టిఫికెట్ పైసా ఖర్చు లేకుండా దరఖాస్తు చేసిన రోజే ఇచ్చారని సంతోషం వ్యక్తం చేసింది.

**ఇంటి వద్దకే అవసరమైన ధ్రువపత్రాలు..**



ఈమె పేరు బొల్లు రమాదేవి, గుంటుపల్లి గ్రామం, బల్లికురవ మండలం. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక గ్రామాల్లోనే ప్రజలకు సేవలు అందించేందుకు సచివాలయ వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. గతంలో ఏ పత్రం కావాలన్నా మండల కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగేవాళ్లం. కుటుంబానికి అవసరమైన కుల, ఆదాయ ధ్రువపత్రాలకు వలంటీర్‌కు దరఖాస్తు చేయగానే ఎలాంటి రుసుము వెంటనే అప్పగించారు. దీంతో ఆమె ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.

**దరఖాస్తు చేసిన వెంటనే కౌలు రైతు గుర్తింపు కార్డు..**



ఈఫొటోలో ఉన్న రైతు పేరు పర్చూరు విజయకుమార్, యద్దనపూడి. రెండు రోజుల క్రితం వలంటీర్ ఇంటికి వచ్చి ఏవైనా సర్టిఫికెట్లు కావాలంటే దరఖాస్తు చేసుకోమని చెప్పాడు. కౌలు రైతు గుర్తింపు కార్డు కావాలన్నాను. వెంటనే సంబంధిత ఫారాలను పూర్తి చేయించి పైసా ఖర్చు లేకుండా కౌలు రైతు గుర్తింపు కార్డు వెంటనే మంజూరు చేశారు. సర్టిఫికేట్ మంజూరు చేయడంతో ఆనందం ఉందని చెప్పాడు.

# జగనన్న సురక్షతో లబ్ధిదారుల్లో సంతోషం

- జగనన్న సురక్షలో సమస్యల పరిష్కారాలు
- చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, ఎమ్మెల్సీ సునీత
- సర్టిఫికెట్లు పంపిణీ చేసిన శాప్‌నెట్ చైర్మన్ కృష్ణ చైతన్య



దైవాలరావూరులో సర్టిఫికెట్లు అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



లబ్ధిదారుడికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఇన్‌చార్జి వెంకటేష్, ఎమ్మెల్సీ సునీత

**మేదరమెట్ల/బల్లికురవ/అద్దంకి రూరల్:** సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారుల్లో సంతోషం నెలకొందని ఏపీ శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. కొరిశపాడు మండలంలోని దైవాలరావూరు, రావినూతల గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాలను అధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం జవాబుదారి ప్రభుత్వమని.. ఇచ్చిన మాట నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. అనంతరం రావినూతలలో 654 మందికి, దైవాలరావూరులో 561 మందికి పలు రకాల సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో ఏ పత్రం కావాలన్నా మండలానికి వెళ్లి అర్జీలు పెట్టి ఆపత్రాలు చేతికి వచ్చే వరకు తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుత ప్రభుత్వంలో తమకు ఎలాంటి పత్రం కావాలన్నా కేవలం వలంటీర్‌కు చెపితే చాలు.. పైసా ఖర్చు లేకుండా ఇంటి వద్దకే పత్రాలను తెచ్చి ఇచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, తహశీల్దార్ సుశీల, ఎంపీడీవో సురేష్‌బాబు, సర్పంచ్ విజయవీణ, పలు శాఖల అధికారులు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

➤ అద్దంకి మండలంలోని కొటికలపూడి, ఉప్పలపాడు గ్రామాల్లోని సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణచైతన్య లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు.

కార్యక్రమంలో మండల కన్వీనర్ జ్యోతి హనుమంతరావు, తహశీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీపీ అవిశెన జ్యోతి, ఎంపీడీవో దేవసేన కుమారి,ఎంపీపీ సభ్యులు, సర్పంచ్‌లు, సచివాయల కన్వీనర్లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

➤ బల్లికురవ మండలం గుంటుపల్లి, ముక్తేశ్వరం గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష క్యాంపుల్లో కృష్ణచైతన్య పాల్గొని 970 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమాల్లో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, సర్పంచ్‌లు ఎం. కృష్ణకుమారి, ఎం శ్రీలక్ష్మి, ప్రత్యేకాధికారులు శ్రీనివాసరావు, కల్పన, తహశీల్దార్ కె. రవిబాబు, ఈవోఆర్డీ సుమతి, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, డీటీ రవికుమార్ అధికారులు పాల్గొన్నారు.

**పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు..**

**వేటపాలెం:** పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు సీఎం జగన్ మోహన్‌రెడ్డి పథకాలు అందజేశారని చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, ఎమ్మెల్సీ పోతుల సునీత పేర్కొన్నారు. గురువారం మండలంలోని పందిళ్లపల్లి, కొత్తపేట గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరణం వెంకటేష్ మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తూ ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. ఎమ్మెల్సీ సునీత మాట్లాడుతూ ప్రజలకు సత్వర మేలు జరగాలని జగనన్న ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అధికారులను ప్రజలకు చేరువచేశారనన్నారు. పందిళ్లపల్లి గ్రామంలో 70, కొత్తపేటలో 280 మంది లబ్ధిదారులకు కుల, ఆదాయ, కౌలు, సర్టిఫికెట్‌లు అందజేశారు.

కార్యక్రమంలో తహశీల్దార్ అశోక్‌వర్ధన్, ప్రత్యేక అధికారి రాజేంద్ర దొర, ఏపీఎం శ్రీనివాసులు, కార్యదర్శి శారద, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, రొండా భరత్, సాధురాఘవ, ఆవుల అశోక్, సజ్జా చంద్ర, నాగరాజు, హేమచంద్ర, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు



ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆమంచి



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

- నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

**యద్దనపూడి:** ప్రజల వద్దకు సుపరిపాలన తీసుకువచ్చే గొప్ప కార్యక్రమమే జగనన్న సురక్ష అని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రం యద్దనపూడి, తనుబొద్దివారిపాలెం పంచాయతీ కార్యాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు అన్ని అర్హతలు ఉండి కూడా ప్రభుత్వ పథకాలు పొందలేని వారిని గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకే ప్రభుత్వం కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. జగనన్న సురక్ష తరహా అత్యంత ప్రయోజనకరమైన పథకం దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాలేదన్నారు. అనంతరం అర్హులైన 747 మందికి సర్టిఫికెట్లు అందజేశారు.

**విద్యుత్‌శాఖ అధికారులపై ఆగ్రహం..**

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై ఆమంచి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా మండలంలోని పలు గ్రామాలల్లో లో ఓల్టేజీ సమస్యతో పాటు విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకొనివచ్చారు. దీంతో ఏఈ సురేష్ అడుగగా అలాంటిదేమి లేదని బదులివ్వడంతో ఏఈపై గ్రామస్తులు వాగ్వివాదానికి దిగారు. దీంతో ఆమంచి ఏఈని గ్రామాల్లో విద్యుత్ సమస్య ఉంటే మీ సిబ్బంది ఏమి చేస్తున్నారని, లైన్‌మెన్‌లు ఎంత మంది ఉన్నారని ప్రశ్నించాడు. మండలంలో ఏ ఒక్క లైన్‌మెన్ ఉండటం లేదని గ్రామాల ప్రజలు తెలియజేశారు. ఇలాగైతే ఎలాగని, పద్ధతి మార్చుకోవాలని లేకుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాఖాపరమైన చర్యలు తప్పవని ఆమంచి హెచ్చిరంచారు. అనంతరం ఫోన్‌లో ఆయన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడారు. సమస్యను వారం రోజుల్లోగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరెడ్డి, ఎంపీడీఓ కృష్ణకుమారి, మండల ప్రత్యేకాధికారి సాంబశివరావు, జెడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ, సర్పంచ్‌లు వల్లేరు రేణుక, వీరారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ దూళిపాళ్ల వేణు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అమ్మఒడి వరం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం

- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

**చీరాల:** పేద విద్యార్థుల పాలిట వరదాయిని అమ్మఒడి పథకమని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం చీరాల రూరల్ మండలం ఓడరేవు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో నాలుగో విడత జగనన్న అమ్మఒడి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క చీరాల మండలంలోనే 12,400 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి రూ. 18.74 కోట్లు నిధులు జమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రం విభజన తరువాత ఆర్థిక పరిస్థితులు అధ్వానంగా ఉన్నా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రతి ఒక్క సంక్షేమ పథకానికి సంబంధించిన నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం ఆయన పరిపాలనకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో శ్రీనివాసరావు, తహశీల్దార్ ప్రభాకర్‌రావు, ఎంపీడీవో నేతాజీ ఎంఈఓ సుబ్రహ్మణ్యేశ్వరరావు, సుధారాణీ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ రమణ, అక్కల శ్రీనివాసరెడ్డి, బిక్కి నారాయణ, గడ్డం శ్రీను, చావలి వాసు, నాదేడ్ల కోటేశ్వరరావు, బుర్ల సాంబశివరావు, బుర్ల మురళీ, తదితరులు పాల్గొన్నారు.

**మత్స్యకారులకు బోట్లు పంపిణీ**



బోట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలరామకృష్ణమూర్తి

రూరల్ మండలంలోని గవినివారిపాలెం పంచాయతీ పరిధిలోని విజయలక్ష్మీపురం గ్రామం మత్స్యకారులకు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 40 శాతం రాయితీతో ప్రభుత్వం ఇస్తున్న బోట్లు, ఇన్సులేటెడ్ వాహనాలను మత్స్యకారులు సద్వినయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కేంద్ర తోపాటు రాష్ట్రం ప్రభుత్వం కూడా మత్స్యకారులకు అనేక సంక్షేమ పథకాలు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ కృష్ణ కిషోర్, ఎఫ్‌డీఓ రాజ్‌కుమార్, డీఎఫ్‌ఏ వెంకట్రావు, సంఘమిత్ర అధికారి రవికుమార్, గ్రామ కాపులు కాటంగారి శ్రీనివారావు, టీ భద్రాచలం తదితరలు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కృష్ణచైతన్య

**అద్దంకి:** సీఎం జగన్ మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు. సంతమాగులూరు మండలంలోని పుట్టావారిపాలెంలో టీడీపీకి చెందిన 20 కుటుంబాలు గురువారం అద్దంకిలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య సమక్షంలో పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని కోరారు. పార్టీలోకి చేరిన వారిలో మాజీ సర్పంచ్ నాలి రామారావు, గుర్రం ఏడు కొండలు, జాజుల బాలకృష్ణ, గన్‌సైదా, నన్నసాని ఏడుకొండలు, జవ్వాజి రామకోటయ్య, రాచగొల్ల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

**ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత**

**బల్లికురవ:** ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రతి ఒక్కరు చదువుకుని విద్యావంతులు కావాలని కృష్ణచైతన్య అన్నారు. గురువారం మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మండల పరిషత్ నిధులు రూ. 10 లక్షలతో ప్రహరీ నిర్మాణానికి చైతన్య భూమి పూజ చేశారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, మండల కన్వీనర్ చింతల పేరయ్య, మండల ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, సర్పంచ్ బీ. అంజలి నాగేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం పుణ్యవతి, పీఆర్ ఏఈ హనుమంతరావు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.




ఎస్ఎల్ గుడిపాడులో ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న చైతన్య


# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

**పర్చూరు (చినగంజాం):** మండలంలోని బోడవాడ గ్రామంలో పలు సీసీ రోడ్ల నిర్మాణానికి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ గురువారం భూమిపూజ చేశారు. రూ.12 లక్షలతో గ్రామంలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన చర్చిలో నిర్వహించిన ప్రార్థనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కఠారి అప్పారావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు, చినగంజాం వైస్ ఎంపీపీ కాటుకూరి బాబురావు, ఎం రాఘవయ్య, జంగా ఎలీషా, కూరాకుల ఇస్సాక్, సర్పంచ్ ఎం అంజమ్మ, శ్రీనివాసరావు, చెరుకూరు సర్పంచ్ సుబ్బారావు, కట్టా రత్నరాజా, గోపతోటి బాబురావు, మాజీ ఉప సర్పంచ్ గాదె సురేష్, కోట శ్రీనివాసరావు, కే రమేష్, బోడవాడ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి



జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న వెంకటేష్



మార్టూరులో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**చీరాల:** స్వాతంత్య్ర సమరయోధుడు, తొలి ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనవని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. గురువారం జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, శ్రీకామాక్షి కేర్ హాస్పిటల్ ఎండీ తాడివలస దేవరాజ్, పీఏసీఎస్ చైర్మన్ బీ కేశవులు, కౌన్సిలర్లు కీర్తి వెంకటరావు, బత్తులు అనిల్, నాయకులు కోలా శివ, బీ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

**మార్టూరు:** బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని మార్టూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, ఎస్సీ సెల్ కన్వీనర్ అట్లూరి సుకుందరావు, భూక్యా బాబునాయక్, చిన వెంకటేశ్వర్లు, గడ్డం మస్తాన్‌వలి, రఫీ, కాళహస్తి కృష్ణమూర్తి, చిమ్మిరిబండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**చీరాల రూరల్:** జగ్జీవన్‌రామ్ వర్ధంతిని విగ్రహ నిర్మాణ కమిటీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ, మాదిగ విద్యార్థి, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ముక్కోణం పార్కు సెంటర్లోని బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య, ఉసురుపాటి సురేష్, జిలకర రమేష్, దుడ్డు సైమన్, వీరమల్లు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పెంపుడు జంతువులపై జాగ్రత్తలు అవసరం

- ప్రపంచ జూనోసిస్ డే



చీరాలలో వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ చిట్టిబాబు

**మార్టూరు:** పెంపుడు జంతువులు, ఇతర పశువులకు సంక్రమించే వ్యాధులపై యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మార్టూరు ఏరీయా వైద్యశాల సహాయ సంచాలకులు వై పద్మావతి అన్నారు. ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గురువారం మార్టూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె రైతులతో మాట్లాడారు. జంతువుల నుంచి మనుషులకు, మనుషులు నుంచి జంతువులకు సంక్రమించే వ్యాధులు గురించి ఆమె రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 57 పెంపుడు కుక్కలకు టీకాలు ఉచితంగా వేశారు. కార్యక్రమంలో యద్దనపూడి పశువైద్యాధికారి బీ సురేష్‌బాబు, సిబ్బంది గోపి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

**అద్దంకి:** పట్టణంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్యశాలలో జూనోసిస్‌డే నిర్వహించారు. కార్యక్రమంలో ఏడీ మోహన్‌రావు, జంతువుల పెంపకం దారులు పాల్గొన్నారు.

**చీరాల అర్బన్:** పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ ఎస్.చిట్టిబాబు అన్నారు. ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా గురువారం స్థానిక వైకుంఠపురంలోని పశువైద్యశాలలో పట్టణ పరిధిలోని పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్‌లు వేశారు. గురువారం చీరాల పశువైద్యశాల పరిధిలోని 130 పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేశామన్నారు.